


సోమవారం | 22 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6


## తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ ఆడ బిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే అతి గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తుమ్మల ఆకాంక్షించారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు ఆట పాటలతో వైభవంగా సాగే బతుకమ్మ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తుమ్మల గౌరమ్మ తల్లిని ప్రార్థించారు.

# సమర్ధవంతంగా స్యాండ్ బజార్ల ద్వారా ఇసుక సరఫరా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 5 స్యాండ్ బజార్ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ఇసుక సరఫరా
- పుష్కలంగా ఇసుక - ఇందిరమ్మ ఇళ్లకు 1,100 కే మెట్రిక్ టన్ను
- మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ
- జిల్లాలోని స్యాండ్ బజార్ లలో ఇసుక లభ్యతపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్థవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర,కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మం లలో స్యాండ్ బజార్ లను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా,అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్ లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/– లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు,కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు,ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు,సత్తుపల్లి స్యాండ్ బజార్ లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు.ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

- కలెక్టరేట్ లో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తొమ్మిది రోజుల పాటు సాగే ఆటపాటల పండుగ ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది. కలెక్టరేట్ లో మహిళలు, స్త్రీ–శిశు సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు అందరూ కలిసి బతుకమ్మ మొదటి రోజు ఎంగిలి పూల

మిగతా 2 లో...



## రైతులకు సకాలంలో యూరియా పంపిణీ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** వానాకాలం పంటల సాగుకు అవసరమైన యూరియాను రైతులకు సకాలంలో సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు అవసరమైన 45,678 మెట్రిక్ టన్నుల యూరియాలో 41,000 మెట్రిక్ టన్నులు కేటాయించబడగా, ఇప్పటివరకు 32,494 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,26 ఆగ్రో రైతు సేవాకేంద్రాలు, 446 ప్రయివేటు డీలర్ల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు.రైతుల సౌకర్యం కోసం 66 కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, యూరియా కేంద్రాల వద్ద కూపన్ల ఆధారంగా పంపిణీ జరుగుతోందని తెలిపారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చినా అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ

మిగతా 2 లో...

## జాతర ప్రశాంతంగా జరగాలి



- భక్తులకు అసౌకర్యం జరగవద్దు.
- అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి.
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

**కారేపల్లి, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** జాతర ప్రశాంతంగా జరగాలి భక్తులు ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగవద్దు,అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం గా నిర్వహించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని

మిగతా 2 లో...

## రైతులకు సకాలంలో యూరియా పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...)

చేయడం వలన బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మకాలు పూర్తిగా నియంత్రించబడ్డాయని కలెక్టర్ అన్నారు. ప్రతి 2,500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ప్రయాణ భారం తగ్గిందని వివరించారు. ఇకనుండి జిల్లాకు కేటాయించిన యూరియా మొత్తాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ప్రతి రైతుకు సరైన సమయంలో యూరియా అందేలా పర్యవేక్షణ కొనసాగుతుందని, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



(మొదటి పేజీ తరువాయి...)

బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరికి చేర్చి, ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని, బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతి ని ఆరాధిస్తూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న, సీడీపీవో లు, కలెక్టరేట్ మహిళా అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో రూ.41 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- లబ్ధిదారులకు అందజేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, తదితరులు
- ఎంపీ రామ సహాయానికి కృతజ్ఞతలు తెలిపిన ఉభయ జిల్లాల లబ్ధిదారులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి 97 మంది లబ్ధిదారులకు రూ. 41 లక్షలు మంజూరయ్యాయి. కాగా లబ్ధిదారులకు ఖమ్మం గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ చెక్కులు అందజేశారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతోనే పేదలకు లబ్ధి ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. అర్హులైన పేదలందరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు వేగంగా ఆర్థిక తోడ్పాటు అందేలా చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండలాధ్యక్షులు బాలాజీ నాయక్, ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షులు అర్వపల్లి శివ, బోడా శ్రావణ్, కాంపాటి వెంకన్న, మైనార్టీ నాయకులు గౌస్, ఐఎన్ టీయూసీ నాయకులు విప్లవ కుమార్, గురుమూర్తి, కరాటే వేణు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర ప్రశాంతంగా జరగాలి.



(మొదటి పేజీ తరువాయి...)

ఉసిరికాయ పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ అమ్మవారి జాతర వచ్చే దసరా నుంచి ఏడు రోజులపాటు ఎంతో ఘనంగా జరుగుతుంది. ఈ జాతర తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద రెండో జాతరగా పేరు ఉంది. ఈ జాతర నిర్వహణపై ఆదివారం ఆలయ ప్రాంగణంలో గల కళ్యాణ మండపంలో మండల స్థాయి అధికారులతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర జరుగు వారం రోజులు అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతిక్షణం భక్తులకు రక్షణగా ఉంటూ జాతరను విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి శాఖ వారు వారి వారి విధులను తప్పక నిర్వర్తించాలని ఆయన అన్నారు. విద్యుత్ శాఖ వారు అనునిత్యం విద్యుత్ కి అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ సర్ఫాస్ చేయాలి, గ్రామపంచాయతీ సిబ్బంది అనునిత్యం బ్లీసింగ్ చల్లుతూ జాతర పరిసరాలను శుభ్రంగా ఉంచాలి, ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు నడిపి భక్తులు రవాణా సౌకర్యం కల్పించాలని, పోలీసు శాఖ వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ట్రాఫిక్ జాము కాకుండా పోలీస్ వారు చూడాలి. ఆరోగ్య శాఖ వారు భక్తులకు ఎలాంటి అనారోగ్యపరిస్థితి కలగకుండా చూసుకోవాలి, గ్రామీణ నీటి సరఫరా శాఖ వారు భక్తులకు నీటి సౌకర్యం కల్పించి నీటి ఎద్దడి లేకుండా చూడాలి, దేవాదాయ శాఖ వారు మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలి, దేవాదాయ శాఖ వారు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు క్యూలైన్ లో దర్శించేటట్టుగా ఏర్పాటు చేయాలని శాఖల వారీగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పర్సాపట్టాభిరామారావు, ఈవో కొండ కింది వేణుగోపాలచార్యులు, ఎమ్మార్వో ఎ. రమేష్, ఎంపీడీవో పి. శ్రీనివాస్, ఎంపీ ఓ ఎం రవీంద్రప్రసాద్, ఆర్ ఐ శుభకామేశ్వరి, సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ఐ బి గోపి, ఎక్సైజ్ ఎస్ఐ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఏఈ రవీందర్, హౌసింగ్ ఏఈ నాగేంద్ర బాబు, పి ఆర్ ఏ ఈ రాజశేఖర్, విద్యుత్ శాఖ సుధాకర్ రెడ్డి, ఏపిఎం పి వెంకటేశ్వర్లు, నాయకులు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్, బానోతు రామ్మూర్తి నాయక్, ఆడప పుల్లారావు, మేదర టోని, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలల్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు పంపిణీ చేశారు. మల్లెల సీతారాములు 22500, రూపాయలు, చెరుకూరి రాజేశ్వరి, 15000 రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు , ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్ మృతి..

**నేలకొండపల్లి: సెప్టెంబర్. 21.( ప్రజా జ్యోతి ).** నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామ సమీపంలో అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామము కు చెందిన, తేజావత్ శారద ట్రాక్టర్. ఆదివారం తెల్లారి జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్, భూక్య పసురాయ. 17. సం:లు మృతి చెందాడు. ఇసుకతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడటంతో డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి మృత దేహాన్ని, పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఉప ముఖ్యమంత్రి

# భట్టి విక్రమార్కపై సీపీఎం ఆరోపణలు తగదు

- భట్టి విక్రమార్క పై విమర్శలు చేస్తే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టే
- ఎన్నడూ లేని విధంగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న భట్టి విక్రమార్క
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
- పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే సీపీఎం పార్టీ రాజకీయ విమర్శలు
- పార్టీ ఉనికి కోసమే మీ పాదయాత్ర తప్ప పేదల కోసం కాదు
- అభివృద్ధికి మారుపేరు భట్టి విక్రమార్క
- విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**బోనకల్,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** గత పది ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ కి దక్కుతుందని పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ తెలిపారు.ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు అత్యంత పేదలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి కుటుంబాలకు అభివృద్ధి ఫలాలను భట్టి విక్రమార్క అందిస్తున్నారన్నారు,అన్ని రాజకీయ సామాజిక వర్గాల ప్రజలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాన దృష్టితో చూస్తున్నారని,అలాంటి నాయకుడికిపై సిపిఎం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం దుదదృష్ణకరం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని పార్టీల నాయకులు భట్టి విక్రమార్క పై బురద చెల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి అసత్య ఆరోపణలు సీపీఎం పార్టీ నాయకులు మానుకోవాలని కిషోర్ కుమార్ హితవు పలికారు,భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న సమయంలో సీపీఎం పార్టీ నాయకులు సైతం వాళ్ళ సమస్యలను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకురావడం,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే వాటిని వెంటనే నెరవేర్చిన విషయాన్ని కిషోర్ కుమార్ గుర్తు చేశారు,లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమంలో కూడా అఖిలపక్ష నాయకులకు సముచిత స్థానం ఇస్తూ వారి అందరి సలహాలు సూచనలు తీసుకున్న విషయాన్ని కూడా తెలియజేశారు,ఇప్పటికే మండల వ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ మొదటి దశ ఇండ్లను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేశామని అన్నారు,మరికొద్ది రోజుల్లో అర్హత కలిగి మిగిలిపోయి ఉన్న వారందరికి కూడా అందిస్తామని కిషోర్ కుమార్ తెలియజేశారు,కాంగ్రెస్ ఎప్పుడు రాజకీయాలు చేయదు పేద ప్రజల కోసం వారి అభివృద్ధి కోసమే పని చేస్తుందని తమ నాయకుడు భట్టి విక్రమార్క కూడా రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని అలాంటి నాయకున్ని కుటిల బుద్ధితో రాజకీయాలు చేస్తున్నారని అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నమని అన్నారు,

> ››› పార్టీ ఉనికి కోసం పాదయాత్ర చేస్తు... భట్టి విక్రమార్కపై సీపీఎం నాయకులు విమర్శలు తగదు

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యమని,దీంతో ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మేరు కాబట్టే అధికారం ఇస్తే కట్టబెట్టారని దుర్గారావు అన్నారు,గత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి పనులు,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమల్లో భాగంగా గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సబ్సిడీతో గ్యాస్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణ మాఫీ,రైతుబంధు,సన్న వడ్లకు బోనస్,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని అన్నారు,ఇప్పటివరకు మండలంలో ఇచ్చిన ఇండ్లలో కులమత రాజకీయ సమీకరణాలు చూడకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించామని ఒక్కసారి సిపిఎం పార్టీ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని దుర్గారావు తెలియజేశారు.శనివారం మీరు చేసిన పాదయాత్ర కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసమే తప్ప పేదల కోసం చేసిన పాదయాత్ర కాదని ఎద్దేవా చేశారు,అభివృద్ధి,సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న భట్టి విక్రమార్క పై అర్థంపర్థం లేని విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఈ పద్ధతి మానుకోవాలని సూచించారు,మీలో మార్పు లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు సిపిఎం పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు నల్లమోతు సత్యనారాయణ,కందుల పాపారావు, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, బోనకల్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మరిది శ్రీను, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి మట్టా దయానంద్



**సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి):** రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం నిర్మాణంలో ఉన్న సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం, అధికారుల క్వార్టర్స్, సింగరేణి కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ఉండగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగవంతం చేయాలని, జిఎం ఆఫీస్ కార్యాలయం త్వరలో ప్రారంభం ఏర్పాటు చేయాలని, కిష్టారం బీసీ కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి అయితే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, నిర్మాణ పనులను పరిశీలించి,పలు సూచనలు సలహాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఓలు ప్రహ్లాద, నరసింహారావు, సింగరేణి సివిల్ సప్లై అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, నెరుకుల్ల అప్పారావు, రవి, ఎన్.టి.ఆర్, ఐ ఎన్ టి యు సి నాయకులు తీగల క్రాంతి కుమార్,కోటి,మురళి,నరేంద్ర,రఫీ, నగేష్,రామచందర్ రావు, కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు ఉన్నారు.

## బచ్చా కార్తీక్ చేయుతగా ఆర్యవైశ్య సంఘం

- విద్యుత్ షాక్ గురైన వ్యక్తికి 15వేలుఆర్థిక సహాయం



**సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన బచ్చా కార్తీక్ గత రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్ గురి అవటంతో, సీరియస్ గా ఉండటంతో హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద, తండ్రి లేకపోవడంతో ఆర్య వైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రూ..15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చికిత్స అందించుటకు డబ్బులు సరిపోయినంత లేనందున, ఎవరైనా దాతలు సహాయ,సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. సహాయం అందించవలసిన వారు ఈ నెంబర్ కు 96761 84849 అందించవలసినదిగా కోరుతున్నారు. సహాయం చేసిన వారిలో వంకదారు వాసు,వందనపు వెంకటేశ్వరరావు,వంకాయల వరప్రసాద్,రాచమల్ల రాము, రాచమల్ల నాగేంద్రరావు, రాచమల్ల రవికుమార్, రాచమల్ల నారాయణరావు, సమమంతుల పెద్ద బసవరావు,సమయంతుల సత్యనారాయణ,సమయం తల శ్రీనివాసరావు ,సుగ్గల బాబు,ముత్త సురేష్ ఉన్నారు.


## ఎక్స్‌పోకు బయలుదేరిన ఫోటో గ్రాఫర్స్

- విజయవంతమైన ఫోటో ఎక్సపో



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం ఫోటోగ్రాఫర్స్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల సభ్యులు ఆదివారం హైదరాబాద్‌లోని ఫోటో ఎక్స్పోలో పాల్గొనేందుకు బయలుదేరారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ. ఫోటోగ్రాఫర్లు ప్రతి సంవత్సరం జరిగే.ఈ ఫోటో ఎక్సపో లో కొత్త కెమెరాలు, ఫోటోగ్రఫీలో నూతన మెలకువలు పరిచయం చేస్తారని తెలిపారు.తెలంగాణ ఫోటో అండ్ వీడి గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగే ఎక్సపో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్సపో లో వివిధ మండలాలు నుంచి భారీగా ఎక్సపో పాల్గొన్నారు. భాష, శంకర్, జగదీష్, మంగీలాల్ యాసిన్, ఎడిట్ పాయింట్ రమేష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ నివాసంలో అగ్నిప్రమాదం







- రూ.25 లక్షల ఆస్తి నష్టం

**రఘునాధపాలెం మండలం ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలోనే 16వ డివిజన్ కొత్తూరు నర్సరీ సమీపంలోని నాగం వారి నగర్ లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.దీంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. భద్రత సిబ్బంది వెంటనే స్పందించి... అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైరింజన్లతో ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలార్పివేశారు.జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారగాని వెంకట్ ఇంట్లో ఈ ప్రమాదంలోసుమారు 25 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని సంభవించిందని యాజమానులు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల సమయంలో చోటుచేసుకున్న ప్రమాదంఫైర్ స్టేషన్ కు సమాచారం ఇచ్చిన యజమాని ఫైర్ ఇంజన్లు వచ్చేలోపే అగ్నికి ఆహుతైన వస్తువులు, విలువైన పత్రాలువిద్యుత్ హై వోల్టేజ్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. షార్ట్ సర్క్యూటే కారణమని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళ్యాణ్ లక్ష్మి, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామపంచాయతీలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ గుడి ప్రాంగణంలో గల కళ్యాణ మండపంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చేతుల మీదుగా కళ్యాణ్ లక్ష్మి, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుంది పేద ప్రజలకు అండగా ఉంటూ వారిపై ఆర్థిక భారం పడకూడదనే భావంతో ప్రతి ఆడపిల్ల తల్లికి ఆర్థికంగా చేయూత నిస్తూ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్నాం, అనారోగ్యంతో వైద్యం చేయించుకున్నటువంటి నిరుపేదలకు ప్రభుత్వ సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం చేస్తున్నఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏ. రమేష్, ఎంపీడీవో పి. శ్రీనివాస్, ఎంపీ ఓ మల్లెల రవీంద్రప్రసాద్, ఆర్ ఐ శుభకామేశ్వరి, సీఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై బి గోపి, వివిధ మండల సాయి అధికారులు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆదివారము ఉదయం 11.00 గంటలకు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, నగరశాఖ, నూతన కమిటిని జిల్లా శాఖ కార్యాలయం, ఖమ్మం నందు ఎన్నుకోవడము జరిగినది. ఈ ఎన్నికలలో ఖమ్మం నగరములోని వివిధ శాఖలలో పనిచేయుచున్నా నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ నూతన కమిటీ తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖకు అనుబంధంగా పనిచేయును,ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు జి. బిక్కు వ్యవహరించినారు.సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి పి. వెంకటరమణ వ్యవహరించి ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగినది.

## నారాయణ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జమ్మిబండ నారాయణ స్కూల్ లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు . పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను విద్యార్థులు ,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు కలసి పేర్చి సాంప్రదాయ పాటలు పాడుతూ ,నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత రంగులమయం చేశారు . ఈ సందర్భంగా ఏజీఎం రామ్‌కీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక .ప్రకృతిని స్మరించుకునే ఈ పండుగ ద్వారా చిన్న వయసులోనే పిల్లలకు మన సంప్రదాయాల విలువలు అర్థమవుతాయి . నారాయణ స్కూల్స్ ఎల్లప్పుడూ సంప్రదాయాలను ముందుంచి , విద్యార్థులకు సాంస్కృతిక చైతన్యం కలిగించే కార్యక్రమాలను నిర్వహించడంలో ముందుంటాయి అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్.ఐ క్రాంతి , ప్రిన్సిపాల్ రేఖ ,కోఆర్డినేటర్లు ప్రవీణ్ ,వినోద ,నీలిమ , వీపీ రమ్య , శోభా రాణి ,ఏ డి షరీఫ్ , ఏఓ నరసింహారావు మరియు పి ఇటీ వీరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ సర్వ సభ్య సమావేశ నిర్ణయంలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




ది ఖమ్మం మర్చంట్స్ అసోసియేషన్ వాణిజ్య పరంగా ఖమ్మం జిల్లా వర్తకుల సంక్షేమం కోసం ఏర్పాటైన సంస్థను వర్తక సంఘం అనే పేరుతో తెలుగులో, మరియు ది ఖమ్మం మెర్చాంట్స్ అసోసియేషన్ అనే పేరుతో ఆంగ్లంలో 1939 సంవత్సరంలో అగ్రగణ్య వర్తకులు స్థాపించినారు. ఈ సంఘం ప్రారంభదశలో నమోదులేని సంఘం అన్ రిజిస్టర్డ్ అసోసియేషన్ గా వ్యవహరించబడినది.ఆ కాలములో ప్రభుత్వ, సామాజిక పరమైన సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని భావించి, 1965 లో సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం నమోదు నం. 1/65 ద్వారా ఈ సంఘానికి చట్టబద్ధ గుర్తింపు కల్పించబడినది.నియమావళి,నిబంధనల ప్రకారం పాలకవర్గాన్ని ఎన్నుకొని, సభ్యుల సాధారణ సభల అభిప్రాయాల ప్రకారం సంస్థ నిర్వహణ సాగిస్తూ,1982 సంవత్సరంనుండి "వర్తక సంఘం తెలుగు నామధేయాన్ని మార్చకుండా, సభ్యుల అభిప్రాయానికి అనుగుణంగా ఛాంబర్ అఫ్ కామర్స్ అనే ఆంగ్ల నామంతో నడిపించబడినది. ఈ పేరుతో ఎన్నికలు నిర్వహించబడినవి,ఉత్తర–ప్రత్యుత్తరాలు కూడ జరిగినవి.ప్రస్తుతం ఈ సంఘం 18 వాణిజ్య విభాగాల నుండి ఏర్పడిన 1300 పై చిలుకు మంది సభ్యులతో విస్తరించిందని, సంస్థను చట్టపరంగా మరింత పారదర్శకతో చేయాలనే ఉద్దేశ్యంతో నమోదు నం. 1/65ప్రకారంగా రిజిస్టర్ చేసి నిబంధనలను సమీక్షించి నవీకరించాల్సిన అవసరం ఏర్పడినది.ఇట్టి ఆశయాలకు అనుగుణంగా ఉన్న సంస్థలో విలీననం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించనైనది. గత తీర్మానాన్ని మరల ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.ఈ రోజు జరిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సర్వసభ్య సమావేశం తీర్మానం.బ్యాంకు ఖాతాల నిర్వహణ, పాన్ కార్డ్ అనుసంధానం వంటి అంశాలపై చర్చించి, సభ్యుల ఏకగ్రీవ అంగీకారంతో నూతనంగా 26,2022 నంబరుతో నూతన సొసైటీగా 9 మంది అధికార ప్రతినిధులతో రిజిస్ట్రేషన్ చేయబడినది. అంతకు ముందు సభ్యులందరిని పునరాలోచన చేసి,కొత్త సభ్యులుగా అందరికీ సభ్యత్వం నమోదు గావించినాం.ఈ ఎన్నికలు పి.బి. శ్రీ రాములు ఎన్నికల అధికారిగా వ్యవహరించి నిర్వహించినారు.ఈ నూతన పాలకవర్గం చట్టబద్ధంగా నడుస్తున్న సమయంలో, 2022 కు పూర్వం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో "వెండి బంగారు శాఖ" సభ్యులలో ఒకరైన శ్రీ వెగ్గళం శ్రీనివాస రావు గారు, కొద్ది మంది సభ్యులతో కలిసి "స్తంభాద్రి బులియన్ అసోసియేషన్" అనే మరో సంఘాన్ని ఏర్పాటు చేసి,వాణిజ్య సంఘాల ఐక్యతకు భంగం కలిగించడమేకాక, క్రమశిక్షణను లేని దిశగా చర్యలు ప్రారంభించారు.ఈ చర్యలపై ఛాంబర్ తరఫున చట్టపరంగా అభ్యంతరం వ్యక్తం చేయగా, పై వ్యక్తి ది మెర్చాంట్స్ అసోసియేషన్ తమదేనని కోర్టును ఆశ్రయించి, గత 85 ఏళ్ళుగా విశ్వాసంతో నిర్మించబడిన వాణిజ్య దేవాలయమైన ఖమ్మం వర్తక సంఘ గౌరవానికి తీవ్ర అప్రతిష్ట కలిగించే చర్యలకు పాల్పడినారు.ఈ నేపథ్యంలో, ఈ రోజు జరిగిన సర్వసభ్య సమావేశంలో 750 పై చిలుకు గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించిన మేరకు, ది ఖమ్మం మర్చంట్స్ అసోసియేషన్ వారి ఆశయం మేరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో విలీనం నకు ఏకగ్రీవంగా అంగీకారం తెలియజేసినారు.భవిష్యత్తులో మా సంస్థను "Chamber of Commerce" అనే నామకరణంతోనే చట్టబద్ధంగా కొనసాగించాలనే నిశ్చయాన్ని ప్రకటిస్తున్నాం. గత తీర్మానాన్ని మరల పునః పరిశీలించి సర్వ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.ఇట్టి సమావేశం లో అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు మరియు పాలక వర్గ సభ్యులు పాల్గొని జయప్రదం గావించినారు.మా సంఘ భవనం పూర్తిగా మా అధీనంలోనే ఉన్నదని, ఎవరైనా అవాస్తవ ప్రచారాలు చేస్తున్నచో అవి అసత్యమని, వర్తకుల ఐక్యతను భంగపరచే ప్రతి చర్యను చట్టపరంగా ఎదుర్కొనగలమని ఈ సమావేశం ద్వారా ఖచ్చితంగా తెలియజేస్తున్నాము.చిన్ని కృష్ణా రావు ((అధ్యక్షులు)మెంతుల శ్రీశైలం (ప్రధాన కార్యదర్శి)గొడవర్తి శ్రీనివాస రావు (పూర్వపు ప్రధాన కార్యదర్శి)సోమా నరేష్ (G Y ) ఉపాధ్యక్షులు తల్లాడ రమేష్‌కోశాధికారి

## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది

- పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్
- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన నాయకులు



**బోనకల్, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి ):** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు ) కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆదివారం పంపిణీ చేశారు.స్థానిక ఉన్నత పాఠశాల సమీపంలోని జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 5 గురు లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు.అనంతరం మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామిలు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో,సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. మండలంలో ఇటీవల 22 లక్షల ఆర్థిక సహాయాన్ని పలు గ్రామాల పేదలకు అందించమని చెప్పారు. బోనకల్ మండలకేంద్రములో 2.53 లక్షల ఆర్థిక సహాయం అందినది అని, మరీదు పద్మ12వేలు,బాలు పాపయ్య 25వేలు,ఆత్మకూరీ లక్ష్మీదేవి యాభై వేలు, షేక్ నూర్జహాన్ 20 వేలు,మరీదు ధనలక్ష్మి 32 వేలు,బాధావత్ సాంబశివరావు 27వేలు,లింగం నాగమణి 60వేలు షేక్ మస్తాన్ బీ25వేలు రూపాయల చెక్కులను లబ్దిదారులకు డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదా నాయక్,పోటు వెంకటేశ్వర్లు,బీపీ నాయక్,మరీదు శ్రీనివాసరావు,పాసంగులపాటి కోటేశ్వరరావు,యార్లగడ్డ కృష్ణయ్య,మోర్ల మహేశ్వరరావు,బానోత్ జ్వాల, గుగులోత్ వేణు,భూక్యా బాలకృష్ణ,మంద హైమవతి, జయకుమారి పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య సందర్భంగా గో దాణా వితరణ కార్యక్రమం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆదివారం శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో భాద్రపద మాస బహుళ అమావాస్య ఆదివారంతో కూడిన విశేషమైన, ప్రత్యేకత కలిగిన మహాలయ అమావాస్య తిథి సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు,గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు,మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన సుమారు రూ.81,000 00ల విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ రూ.65000, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల కీ రూ 12,000 శ్రీ లక్ష్మీ రంగనాథ గోశాలల కి రూ.4,000 ల విలువ గల బెల్లంబాక్స్ లు, తవుడు,మినప,పెసర,కంది,బొబ్బర చున్నీ, శనగ చెక్క,వరిపేలాలు,కూరగాయలు,ఆకుకూరలు, పండ్లు తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల పక్షనా వితరణ చేయడమైనది.ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, సుంకర యెల్లారావు, పల్లా లింగయ్య, పెనుగొండ సాయికుమార్, వంగవీటి నవీన్,చల్లా రమేష్,జంగిలి రమణ,శ్రీరంగం వీరేష్, మిట్టపల్లి ప్రభాకర్ రావు, తదితరులతో పాటు ఆయా గోశాల బాధ్యులతోపాటు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు,దాతలందరకు,గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ,శ్రీ స్వామి వారిముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశిస్సులు అందించినారు.

# రైతుల నడ్డి విరుస్తున్న నకిలీ మందులను అరికట్టాలి..

- రైతాంగాన్ని కాపాడాలి..
- బిజెపి నాయకులు ఆపతి రామారావు..





**తల్లాడ, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోనిఅన్నారుగూడెం గ్రామంలో రైతు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో రైతాంగం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. పొలాలలో పెరిగిపోయిన దొంగ వరి (నకిలీ గడ్డి )ని ప్రదర్శిస్తూ రైతులు గట్టిగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో అన్నారుగూడెం, గోపాలపేట, బాలంపేట, మల్లారం, తల్లాడ, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, వెంగన్నపేట, నూతనకల్ తదితర గ్రామాల్లో రైతులు వరి పొలాలలో వెదజల్లే పద్ధతిలో సాగు చేశారు.కలుపు నివారణ కోసం పి ఐ కంపెనీ లగాసీ, డిఎస్ఎఫ్ కంపెనీ పాసెట్, బాసాగ్రామ్, బేయర్ కంపెనీ రైస్ బ్రాన్, కొట్టివా కంపెనీ నో వ్యాక్సిడ్ వంటి పలు మందులను 5,000 నుంచి 10,000 రూపాయల ఖర్చుతో కొనుగోలు చేసి స్ప్రే చేసినప్పటికీ ఫలితం రాలేదు.వరిని పోలిన దొంగ వరి చావకుండా మరింత విస్తరించి, పొలాలను గడ్డి మయం చేసి, పంట దిగుబడి సగానికి తగ్గించే పరిస్థితి నెలకొంది. మేము రాత్రింబగళ్లు కష్టపడి పండించే పంటలను నకిలీ మందులు నాశనం చేస్తున్నాయి. కంపెనీలు లాభం కోసం నాసిరకం మందులు సరఫరా చేస్తూ రైతును అప్పుల బారిన పడేస్తున్నాయి. ఇలా సాగితే రైతు బతకలేడు, వ్యవసాయం కూడా బందు చేయాల్సిన పరిస్థితి వస్తుంది" అని రైతులు కన్నీటి గాథ చెప్పారు. ప్రభుత్వం తక్షణ చర్య తీసుకొని నకిలీ కలుపు మందులు, నాసిరకం ఉత్పత్తులు సరఫరా చేసే డీలర్లు, కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.రైతులకు నాణ్యమైన కలుపు మందులు అందుబాటులో ఉంచాలి. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయి వరకు వచ్చి రైతులను చైతన్య పరచాలి, సరైన మందులపై అవగాహన కల్పించాలి.నష్టపోయిన రైతులకు ప్రత్యేక నష్ట పరిహారం ప్రకటించాలి.ఆపతి వెంకట రామారావు రైతు నేత మాట్లాడుతూరైతు బతకడం అంటే దేశం బతకడం. రైతు కూలిపోతే దేశ ఆర్థిక వ్యవస్థ కూలిపోతుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రైతులను రక్షించాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎల్లంకి వెంకటేశ్వర్లు, మల్లేడి రామారావు, కొమ్మినేని బాబురావు, కొమ్మినేని శ్రీనివాసరావు, నున్న నరసింహారావు, బీరెల్లి సామేలు, చీకటి వెంకటేశ్వర్లు, దుర్గినేని సత్యనారాయణ, మేడ మోహన్రావు, జక్కంపూడి నాగేశ్వరరావు, దీవెల సీతారాములు, దొబ్బల చంద్రం, చిట్టెం నరసింహారావు, అనుమాలు వెంకట రామారావు, తొండపు మధు, తొండపు వెంకటేశ్వరరావు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, గాద కృష్ణారావు, పెరిక కిరణ్ గౌడ్, తమ్మిశెట్టి కృష్ణ, నల్లమోతు తిరుమలరావు పాల్గొన్నారు .

# నిరు పేద విద్యార్ధికి లయన్స్ క్లబ్ చేయూత

- డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ల్యాప్టాప్, నగదు అందజేత




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో ఫిజిషియన్,ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి అండగా నిలిచారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలలో ముందు ఉన్న లయన్స్ క్లబ్ నిర్వహకులు ఆదివారం ఖమ్మం నగరంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బాణోత్ గీతిక అనే నిరుపేద విధ్యార్థికి చేయూతను అందించారు. విద్యార్థిని చదువుకు అవసరమయ్యే విధంగా రూ. 40 వేల విలువగల ల్యాప్ ట్యాప్ ను,ఫీజు నిమిత్తం రూ.21,500 నగదును నగరంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆదివారం విద్యార్థికి అందజేశారు. ల్యాప్ టాప్ ను లయన్ మోతుకూరి మురళీధర్రావు కూతురు బి.మౌనిక చె అందించగా నగదును క్లబ్ సభ్యులు సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జగదీష్. సభ్యులు డాక్టర్. ఏ.రాఘవరెడ్డి, మోతుకూరి మురలీధర్రావు, క్లబ్ కార్యదర్శి ఎం.దు నాగేశ్వరరావు, కోశాధికారి ఎన్.కృష్ణమూర్తి,కే.విశ్వేశ్వరరావు ఏ.గోవర్ధన్రావు, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ఏసుబాబుకు ఘన సన్మానం



**పాలేరు ఆర్సీ సెప్టెంబరు 21 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల కేంద్రంలోని సిఎస్ఐ ఇమ్మానియేలు చర్చి పాస్టర్ రెవరెండ్,నక్క ఏసుబాబుకు ఆదివారం సంఘస్తులు ఘన సన్మానం చేశారు.ఈ చర్చిలో గత 16 నెలల పాటు సేవలందించి వైరా మండలం గోవిందపురం చర్చికి బదిలీ కావడంతో ఏసుబాబు,కరుణకమలాకర్ దంపతులకు సన్మానం చేశారు.వారికి శాలువాలు కప్పి,నూతన వస్త్రాలు బహుకరించారు.సంఘస్తులు మాట్లాడుతూ ఏసుబాబు కూసుమంచి పాస్ట్రేట్ కు చేసిన సువార్త పరిచర్య గురించి, చర్చి అభివృద్ధి కి,చేసిన సేవలు, చర్చి నిర్మాణం ఆయన చేసిన కృషిని వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘ పె ద్దలు,పాస్ట్రేట్ కోశాధికారి సరిత,సంఘస్తులు,అరు ణ,కృపా,గోపాల్,మార్టిన్,కళ్యాణి,అబ్రహం,జాన్ కుమారి,ఉషా, బాను,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

- ప్రభుత్వ హామీలు అమలు చేయాలి. వ్యకాస వైరా డివిజన్ అధ్యక్షకార్యదర్శులు.



**కారేపల్లి, సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి :** దేశాభివృద్ధిలో కీలక రంగమైన వ్యవసాయ రంగంలోని కార్మికులకు సమగ్ర చట్టం లేక న ష్ట పోతున్నార ని వారికి చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్షకార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. వైరా డివిజన్ నూతన కమిటీ ని శనివారం కారేపల్లిలో జరిగిన మహాసభలలో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ, కొండబయిన నాగేశ్వరరావు లతో పాటు మరో 23 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. దీనికి సంబంధించి మహాసభ వివరాలను ఆదివారం వారు వివరించారు. వ్యవసాయ రంగంలో అధునిక పరికరాలు వినియోగంతో కూలీలకు పని తగ్గిపోయిందన్నారు. పేదలకు పనులు కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉన్న ఉపాధీ హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నంలో నిధులు కేటాయింపు తగ్గిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వానికి పెద్దల లాభాలపై ఉన్న ప్రేమ, పేదల జీవితాలకు ఆధారమైన ఉపాధీ కల్పనపై లేదన్నారు. పేదల పోడు సాగుపై పారెస్టు నిర్భాందాలతో పాటు చేతికి వచ్చిన పంటల ధ్వంసానికి దిగటం విచారకరమన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ, కార్పోరేషన్లలో వీలిన గ్రామాల ప్రజలకు ఉపాధీ దూరమైందన్నారు .పట్టణ ప్రాంతాలకు ఉపాధీ హామీని విస్తరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కేంద్రం పేదల జన్ధన్ ఖాతాలలో పైకం జమచేయాలని, రాష్ట్రం ప్రభుత్వం పేదలకు రూ. 12 వేలు మంజూరు చేయాలన్నారు. పేదల సమస్యలపై వ్యకాస పోరాటా పంథానురూ పొందించే క్రమంలో మహాసభలు ఉత్సహ భరితంగా జరిగాయన్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్, కార్యదర్శి యన మనగండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలి బతుకమ్మ సంబరాలు@ త్రివేణి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఎంగిలి బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఉపాధ్యాయునిల చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బతుకమ్మ పండుగ అంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది పూలు. ఎందుకంటే బతుకమ్మ కోసం తీరొక్క పూలు తీసుకొచ్చి, అందంగా బతుకమ్మను పేరుస్తుంటారు. అయితే బతుకమ్మ పేర్చే టప్పుడు తప్పనిసరిగా కొన్నిరకాల పూలు మాత్రం ఉంటాయి.అందులో తంగేడు పువ్వు, గునుగు పువ్వు,సీతమ్మవారి పువ్వు ఈ మూడు లేకుండా చాలా వరకు బతుకమ్మను పేర్చరు. అయితే వీటిలో గునుగు పువ్వు మాత్రం కంపల్సరీ ఉంటుంది. ఈ పువ్వుతో బతకమ్మను పేర్చడం వలన బతుకమ్మ అందంగా రావడమే కాకుండా, చూడటానికి కూడా చాలా బాగా కనిపిస్తుంది అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూఅమ్మవారికి నైవేద్యంగాపితృ పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటారు. ఈ రోజున చాలా మంది తమ పెద్దలను,పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి,ఆ తర్వాత భోజనం చేసి బతుకమ్మను తయారు చేస్తారు. ఈ ఎంగిలి పూల బతుకమ్మ రోజున గౌరీ దేవి కి సమర్పించే నైవేద్యం ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యంలో నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి, తులసి ఆకులు, వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు. బతుకమ్మ ఆటపాటలు పూర్తయిన తర్వాత ఆ ప్రసాదాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇలా తొలి రోజు బతుకమ్మ పండుగ ముగుస్తుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయునిలు బతుకమ్మలు తయారు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆకుల సత్యం ఘనంగా జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక 48వ డివిజన్ సారథి నగర్ ప్రాంతంలో డివిజన్ మున్నూరు కాపు సంఘ ముఖ్య కార్యదర్శి ఆకుల సత్యం జన్మదిన వేడుకలను ఎక్స్ డివిజన్ కార్పొరేటర్ తోటా రామారావు ఆధ్వర్యంలో టి ఆర్ ఆర్ టి ఆర్ ఆర్ కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు ఆకుల సత్యం చే కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి ఆశీర్వదించడం జరిగింది. వారు ఈ వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టినరోజు మానవ జీవితంలో విలువైన రోజు అని! గత స్మృతులను గుర్తు చేసుకొని బావి జీవితానికి నాంది పలికే రోజు అని ప్రతి ఒక్కరూ ఈ శుభప్రదమైన రోజు ఆనందంగా గడపాలని కొనియాడుతూ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.వంగాల వెంకట్ , చేతి కృష్ణ బాబా,కిషన్ నాయక్,నవీన్, షమ్మీ, రవీందర్,కునుపూరి మహేష్, రామ కృష్ణ, ఆకుల నరసింహ,టైలర్ శీను మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు శాబాసు రమణ రాకం శ్యామ్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమ వీరుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా స్థానిక లకారం ట్యాంకు బండిపై ఉన్న వారి విగ్రహానికి ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. పెద్దలు బొమ్మ రాజేశ్వరరావు , జెల్లా లక్ష్మీనారాయణ , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ప్రధా న కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ ,బండారు శ్రీను , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్య క్ష కార్యదర్శులు దుస్స సత్యనారాయణ , పిల్లల మర్రి కొండలరావు , యువజన విభాగ అ ధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం ,కమర్తపు శ్రీ ధర్ , రచ్చ శీను , గురు లింగం, కూర పాటి సతీష్ , వేణు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడపడుచుల అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- తెలంగాణ ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బతుకమ్మ అంటే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. బతుకమ్మ పాటలు లో మహిళల కష్టసుఖాలు. ప్రేమ. స్నేహం. బంధుత్వం.ఆప్యాయతలు.భక్తి. ఉంటాయి. సుమారు 1000 సంవత్సరాల నుండి బతుకమ్మను తెలంగాణ ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఆడపడుచుల అస్తిత్వం బతుకమ్మ పండుగ లో ఉంది. బతుకమ్మ ఏ కవి కలానికి అందని తీయని మహాకావ్యం నీటిని గాలిని శుద్ధి చేసి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించే వైద్య చర్య లాగా కూడా భావించవచ్చును. తామర' తంగేడు అల్లి.బంతి. గునుగు. మొదలైన తెలంగాణలో దొరికే ప్రతి పువ్వుతో బతుకమ్మను పేరుస్తారు వీటిలో ఔషధ గుణాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఆడబిడ్డలు తన ఇంటిలో జన్మించిన మహాలక్ష్మి అని కుటుంబ సభ్యులందరూ పాదాలకు నమస్కరించే సాంప్రదాయం కూడా తెలంగాణలో ఉంది. మహిళా తల్లులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్‌కు జై కొట్టిన ముదిరాజులు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తి రోజురోజుకి పెరుగుతున్నది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ముదిరాజు వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుని వస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, నాయకులు జడల రమేష్, చీకటి శ్రీను, బాజా సత్యనారాయణ, నేలమర్రి నాగేందర్, సోమనబోయిన మహేష్, మల్లారపు యాకన్న, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



# పాముకాటుకి గురై రైతు మృతి

- శోకసముద్రంలో కుటుంబ సభ్యులు.



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొమ్మెనపల్లి వీరన్న తండ్రి చంద్రయ్య వయసు 53 సంవత్సరాలు తనకున్న స్వంత వ్యవసాయభూమి రెండు ఎకరాలు కానీ ఆ కొద్ది భూమితో పంట తక్కువ పండటం తో ఇంకా బాగా కష్ట పడి ఎక్కువ పంట పండించు కోవాలని అదే గ్రామంలోని ఇద్దరు రైతుల వద్దనుండి పది ఎకరాలు కౌలుకి తీసుకొని కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు రోజులాగానే వ్యవసాయపనుల నిమిత్తమని ఆదివారం ఉదయం సుమారు 9 గంటలకు అతను కౌలుకి తీసుకున్న వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి అతను వేసిన పత్తి చేనులో కలుపు మొక్కలు తొలగించేందుకు తన కున్న రెండు ఎద్దులతో గొర్రు కట్టుకొని పత్తి చేనును పాటు చేస్తుండగా ఆకస్మాత్తుగా అతని వైపుగా వచ్చిన విషపూరితమైన పింజర కాలు క్రిందతొక్కడంతో పాము తన కాలుకి కాటు వేసింది అట్టి విషయాన్ని అతను గమనించి నన్ను పాము కరిచిందని గమనించి. ఆ పామును చూసి వెంటనే చంపి చేత పట్టుకొని ఊర్లోకి వచ్చి తన కుటుంబీకులకు చెప్పి వారి సహాయంతో ఖమ్మం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యసేవల నిమిత్తం వెళుతుండగా విషం బాడీ లోకి వెళ్లి చల్లటి చెమటలు పట్టి కండ్లుతిరిగి స్పృహ తప్పి పడిపోగా ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా అక్కడ ఇతనిని పరిశీలించిన వైద్యులు ఇతను చనిపోయినారని ఆసుపత్రి వైద్యులు తెలపడంతో డెడ్ బాడీని వెంటనే తిరిగి పైనంపల్లి తన స్వగ్రామానికి తీసుకువచ్చిన బంధువులు. చనిపోయిన వ్యక్తికి భార్య. మల్లమ్మ., కుమారుడు మహేష్ , కుమార్తె హేమలత కలరు. కుమార్తెకి పెండ్లి చేశారు. కాగా కుమారుడు చదువుకొనుచున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్య , కుమారుడు, కుమార్తె రోదిస్తూ ఇంటి యజమాని చనిపోవడంతో మా కుటుంబం అధోగతి పాలయిందని భార్య, కుమారుడు, కుమార్తె రోధిస్తున్న రోదనలు మిన్నంటాయి. పాము కాటు గురై మరణించిన ఓ యువ రైతు కుటుంబాన్ని గవర్నమెంట్ తక్షణమే స్పందించి ఆదుకోవాలని చనిపోయిన రైతు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్న గ్రామ ప్రజలు.

## నషాముక్త భారత్ పై అవగాహన సదస్సు




**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి :** నషాముక్త భారత్ కార్యక్రమంపై అవగాహన సదస్సు ఎన్ఎస్ఎస్ శీతాకాలపు ప్రత్యేక శిబిరం రెండవ రోజున వెదుళ్ళ చెరువు గ్రామంలో ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా నషా ముక్తి భారత్ పైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్ప్ జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్ హాజరయ్యారు. నషాముక్తుభారత్, స్వదేశీ వస్తు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ యువకులు కూడా ఈ ప్రతిజ్ఞ చేశారు .మరో అతిథి దుర్గాప్రసాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లక్షణాలు ,లక్ష్యాల గురించి వాలంటీర్లను ఉత్తేజపరిచారు. ఎన్ఎస్ఎస్ పి ఓ నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి కళాశాల సిబ్బంది చంద్రమౌళి, పరశురాం, ఉపేంద్ర చారి, చామకూరి ఉపేందర్ పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ముమ్మరంగా ఏర్పాట్లు

- డోజర్ సహాయంతో పారిశుద్ధ్య పనులు చేయించిన పంచాయతీ, కాంగ్రెస్ నాయకులు





**పాలేరు ఆర్సీ సెప్టెంబర్21 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచెరువు గ్రామంలో ఆదివారం పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో ప్రతి ఏడాది బతుకమ్మ, దేవి నవరాత్రుల సంబురాలను ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు, యువత బతుకమ్మ ఉత్సవాలను, భక్తులు నవ రాత్రులు పాటు కనకదుర్గమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే గ్రామంలోని చెరువు వద్ద బతుకమ్మలను, దుర్గమ్మ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాలను డోజర్ల సహాయంతో శుభం చేశారు. భక్తులు, మహిళలు చెరువులోకి దిగేందుకు గాను ప్రత్యేకంగా ర్యాంప్ ఏర్పాటు చేశారు. అలాగే చెరువుకట్టకు ఇరువైపుల శుభ్రం చేయించారు. చెరువు కట్టకు వీధి లైట్లు వేశారు. శ్మశాన వాటిక వద్ద జేసీబీతో చెత్తను, పిచ్చి మొక్కలను, కంప చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, బెజవాడ శ్రీకాంత్, గుండమాల పుల్లయ్య, పంచాయతీ సిబ్బంది బాలబోయిన గోపి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగకి ఊరేళ్తున్నారా జర జాగ్రత్త

- ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరిక



**బోనకల్, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):** దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిల వెంకన్న ప్రజలను ముందస్తు అప్రమత్తం చేశారు.దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలకు,విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు,అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాలన్నారు,సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిదన్నారు,తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దన్నారు,మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదని సూచించారు,నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్ / సెక్యూరిటీ గార్డ్ / సర్వెంట్ గా నియమించుకోవాలని తెలిపారుసోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండిమీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్ / ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్సై వెంకన్న తెలిపారు..